శ్రీను మేల్కొలుపు ...

జగదీష్‌పూర్ ఎలా ఒక ఆదర్శ గ్రామం అయిందో కథ



భాగం-3

ఇప్పటివరకూ నగరంలో నివసిస్తున్న విద్యావంతుడైన స్థానిక యువకుడు శేఖర్, జగదీష్ పూర్ లో ఉన్ననిరక్షరాస్యత మరియు మూఢాచారాన్ని తొలగించాలని నడుం కట్టుకోవడం మీరు చూసారు. శ్రీను, నాగార్జున, వసంత, లక్ష్మి మరియు ఇత గ్రామస్థులకు రాజస్థాన్ ఆటామిక్ పవర్ ప్లాంట్ సందర్శించేందుకు ఏర్పాటు చేసాడు. తద్వారా అణుశక్తిపై అపోహలు మరియు భయాలు తొలగించవచ్చు. రాజస్థాన్ ఆటామిక్ పవర్ ప్లాంట్ సందర్శించిన తరువాత, శ్రీను, నాగార్జున, వసంత మరియు లక్ష్మి యొక్క మనసులలో ఉన్న ప్రశ్నలు మరియు సందేహాలు అన్నీ చాలా వరకూ తొలగిపోయాయి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సందర్శించిన తరువాత, వారిహృదయాలలో ఉత్సాహంతో మరియు ఆనందంతో నిండి ఉన్నారు ఇంకా వారి గ్రామం యొక్క చిత్రం అభివృద్ధి వారి మనస్సులలో రూపుదిద్దుకుంది.

అయితే జగదీష్ పూర్ గ్రామం మారగలదేమో; భవిష్యత్తు మరియు అభివృద్ధి అక్కడ ఉంటుందేమో, చివరికి శ్రీను మరియు అతని ఇతర గ్రామ స్నేహితులు మార్పు కనుగొలరేమో చూద్దాం.

రండి, అద్భుతమైన మార్పును ఆనందిద్దాము...



రాజస్థాన్ ఆటామిక్ పవర్ ప్లాంట్ సందర్శించిన తరువాత, ఆరోజు అందరు గ్రామస్థులు శేఖర్ తో కలసి సర్పంచ్ గారి ఇంటికి వెళ్ళారు.







ఓహ్! శుభోదయం! శుభోదయం! రండి లోనికి మరియు కూర్చోండి... సరే, మీ ప్రయాణం ఎలా జరిగింది? న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సందర్శించిన తరువాత మీరు ఎలా అనుభూతి చెందారు? మీ ముఖంలో సంతోషం మీరందరూ ఆనందించారని చెబుతోంది. అవునా శ్రీనూ?







అవును, సర్పంచ్ గారూ. ఇది మా అబ్బాయి వలననే సాధ్యమైంది... అతను మమ్మల్ని ఈ సందర్శనకు తీసుకెళ్ళకపోతే, మేము అణుశక్తి యొక్క ప్రయోజనాలను ఎన్నటికీ తెలుసుకునేవారము కాదు.

వాస్తవానికి, న్యూక్లియర్ పవర్ ప్లాంట్ చుట్టూ ఉన్న చక్కని పచ్చదనం చాలా అందంగా ఉందంటే మాకు వెనక్కి రావాలనిపించలేదు.


అవును, సర్పంచ్ గారూ... మరియు అభివృద్ధి అంటే ఏమిటి, ఒక గ్రామం ఎలా పురోగతి చెందుతుంది, గ్రామస్థుల జీవన విధానం ఎలా మారుతుంది - ఇవన్నీ మాకు తెలిసేవి కాదు... ఇవన్నీ చూడటానికి మాకు అవకాశం వచ్చింది మా శేఖర్ బాబుకి ధన్యవాదాలు
ఓహ్ లేదు ఆంటీ... నేనే మీ అందరికీ ధన్యవాదాలు తెలపాలి నా మాటలు విశాల హృదయంతో విన్నందుకు మరియు పవర్ ప్లాంట్ సందర్శించేందుకు అంగీకరించినందుకు.
నన్ను నమ్మండి... ఈ రోజు నేను మీ అందరికన్నా సంతోషంగా ఉన్నాను ఇప్పుడు చెప్పండి మీరు అందరూ గ్రామం యొక్క భవిష్యత్తు మరియు పురోగతికి సిద్ధంగా ఉన్నారా.
అవును, అవును.. మేము అందరం సిద్ధంగా ఉన్నాము...
అయితే, మన గ్రామంలో ఒక న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మించవచ్చా?
ఖచ్చితంగా. దీని కోసం మీరంతా సిద్ధం కండి... (హా...హా...హా...). కానీ శేఖర్, ఇది అంతా ఎలా జరుగుతుంది?





ఇప్పుడు, అదంతా నాకు పదిలేయండి, తాతగారూ. గత సంవత్సరం, ప్రభుత్వం మన గ్రామం జగదీష్ పూర్ సమీపంలో ఒక న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మించాలని నిర్ణయించింది. మన గ్రామం చుట్టూ ఉన్న నేల ఒక న్యూక్లియర్ పవర్ ప్లాంట్ స్థాపించడానికి చాలా అనువైనది.. మనం ఆఫీసర్ల రాక కోసం ఎదురుచూడాలి.





ఓహ్ లేదు అంకుల్... న్యూక్లియర్ పవర్ ప్లాంట్ యొక్క అధికారులతో నేను మాట్లాడతాను మరియు మన గ్రామాన్ని సందర్శించవలసిందిగా నేను వారిని కోరుతాను... దీనికి కొంత కాలం పట్టవచ్చు... కానీ అన్నీ బాగుపడతాయి... నేను రేపు నగరానికి వెళుతున్నాను కొన్ని రోజుల తరువాత తిరిగి వస్తాను. అప్పటివరకూ, అందరికీ సెలవు...





సరే, తాతయ్యా... ఇప్పుడు నేను వెళ్ళాలి... అతి త్వరలో మనం మళ్ళీ కలుద్దాము.



దేవుని దీవెనలు, బాబూ... (దాని తరువాత, శేఖర్ పట్టణానికి తిరిగి వెళతాడు, అందరు గ్రామస్థులు, వారు హృదయాలలో భవిష్యత్తు గురించి కలలు ఉంచుకుంటూ వారి ఇళ్ళకు వెళతారు.)





హలో, తాతయ్యా... నమస్కారం. నేను శేఖర్ ని... నువ్వు ఎలా ఉన్నావు?



ఓహ్ శేఖర్! దేవుని దీవెనలు, బాబూ... నేను చాలా బాగున్నాను... పట్టణంలో సంగతులు ఏమిటి.



తాతయ్యా, ఇక్కడ అంతా బాగానే ఉంది. మీకొక శుభవార్త చెప్పాలి. నేను నా ఇంజనీరింగ్ పరీక్షలు పాసయ్యాను ఇంకా, నాకు ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం వచ్చింది.





తాతయ్యా, మీరు నాకు తల్లిదండ్రులకన్నా ఏమీ తక్కువ కాదు.., ఇంకొక విషయం...వచ్చే వారం, అణు శక్తి డిపార్ట్మెంట్ నుంచి అధికారులు మన గ్రామానికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సర్వే చేయడానికి వస్తున్నారు మీరు అంతా సిద్ధంగా ఉండండి... వీలైతే, నేను కూడా వస్తాను.

భేష్! ఇది నిజానికి చాలా శుభ వార్త. నేను అందరు గ్రామస్థులకు వెంటనే తెలియజేస్తాను...

సరే తాతయ్యా... ఇప్పుడు నేను మీ నుండి సెలవు తీసుకుంటాను... నేను అక్కడికి చేరిన తరువాత మట్లాడతాను... సెలవు, తాతయ్యా... సరే, ఆశీస్సులు బాబూ...

(ఒక వారం తరువాత... గ్రామస్థులందరూ ఒక చోట గుమిగూడి అక్కడ కూర్చొని కబుర్లాడుకుంటున్నారు మరియు పరస్పరం చర్చించుకుంటున్నారు... అప్పుడే, 3-4 కార్లు వచ్చి ఆగాయి).

మీ అందరికీ శుభాకాంక్షలు! మేము అందరం ఇక్కడికి అణుశక్తి డిపార్ట్మెంట్ నుంచీ వచ్చాము.. మీ గ్రామం పరిసరాలలో ఒక న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది... ఈ ఉద్దేశ్యంతోనే మేము అందరం ఇక్కడికి వచ్చాము...

నమస్కారాలు. నేనిక్కడ సర్పంచిని. దయచేసి రండి, సార్ జగదీష్ పూర్ గ్రామానికి మీ అందరికీ స్వాగతం. ఓహ్, కుర్చీలు తీసుకురండి... (వాళ్ళంతా కుర్చీలలోకూర్చుంటారు.)

అవును, సార్. దయచేసి మాకు చెప్పండి. మేమి గ్రామస్థులమంతా మీకు ఎలా సహాయపడగలము?

చూడండి, నా పేరు జీవన్ కుమార్. మరియు వీరు నా సహోద్యోగులు, ప్రమోద్, సావర్కర్, కిశోర్ మరియు నవీన్...

చూడండి, సర్పంచ్ గారు. చాలా సంపత్సరాలకు పైగా నిర్వహించిన అధ్యయనాల ఆధారంగా, మీ గ్రామం చుట్టూ ఉన్న ప్రాంతం ఒక న్యూక్లియర్ ప్లాంట్ నిర్మించడానిక అనువైనదిగా కనుగొన్నారు. భూగోళిక అంశాల పరంగా, ఈ ప్రాంతం భూకంపాలు మరియు సునామీల నుండి పూర్తిగా సురక్షితమైనది. అంతేకాకుండా, స్థానిక ప్రజల యొక్క జీవన విధానం వాస్తవంగా ఏమీ ప్రభావితంకాదు, ఇక్కడ నేల తక్కువ సారవంతైనదు... నిజానికి, పవర్ ప్లాంట్ కసం ప్రభుత్వం మీ భూమిని కొంటే, మీకు సరైన పరిహారం ఇవ్వబడితుంది.



అవును. అది కాకుండా, గ్రామంలోని విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు చాలా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయి, మరియు వారి అర్హతలకి తగినట్లు వారికి ప్రాధాన్యతను ఇస్తారు.

మరియు సర్పంచ్ గారు... న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మించడం వలన గ్రామం కూడా అభివృద్ధి చెందుతుంది.. మెటల్ రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీటికి సరియైన ఏర్పాటు, మరుగుదొడ్లు నిర్మిస్తారు... ఇది మీ జీవితాలను చక్కగా ఉంచుతుంది...





అవును, దానికి తోడు, పిల్లలకు ఒక పాఠశాల మరియు ఆధునిక ఆసుపత్రిని కూడా నిర్మించవచ్చు... మరియు అప్పుడు మీరు విద్య మరియు చికిత్స కొరకు నగరానికి వెళ్ళవలసిన అవసరం ఉండదు...

ఇంకా, మీ గ్రామంతో బాటు పరిసర గ్రామాలకు తగినంత విద్యుచ్ఛక్తి ఉంటుంది, తద్వారా, మీ పొలాల నీటి పారుదలకు గొట్టపు బావులను ఉపయోగించవచ్చు దాని వలన పంట దిగుబడి మరింత పెరుగుతుంది...





మాకు కావలసినదల్లా మీ నుండి సహకారం, తద్వార మా పనిని మేము త్వరగా ప్రారంభించవచ్చు...



ఇది నిజానికి మన అదృష్టం... మేము, గ్రామస్థులం అంతా, మీతో ఉన్నాము... మీరు వీలైనంత త్వరగా పనిని ప్రారంభించవచ్చు. మా సహకారం అంతా అందజేస్తాము... మరియు అలాగే, నేను నా మనవడు శేఖర్‌ని కూడా, పరిచయం చేస్తాను.



సరే అలాగే శేఖర్, నాకు అతను గుర్తున్నాడు. అతనే మిమ్మల్నందరినీ కలవమని అడిగిన వ్యక్తి. అది నాకు జ్ఞాపకం లేదు ఏమయినప్పటికీ, అతను మమ్మల్ని తరువాత కలిస్తారు. మేము ఇప్పుడు వెళుతున్నాము మరియు మిమ్మల్ని త్వరలో కలుస్తాము.. (దాని తరువాత, గ్రామస్థులు మరియు సర్పంచి వారిలో మారు చర్చించుకుంటారు.)

(కొన్ని రోజుల తరువాత... ప్రజలు సర్పంచ్ గారి ఇటి వద్ద సమావేశం అయ్యారు... మళ్లీ 2-3 కార్లు గ్రామం వద్దకు వచ్చాయి మరియు కొందరు వాటి నుండి దిగారు... మరియు సర్పంచ్ గారి ఇంటి వద్ద....)



శుభ దినం సర్పంచ్ గారు... ఎలా ఉన్నారు మీరు?



ఓహ్, దయచేసి రండి, సార్... మేము అంతా బాగున్నాము...



సర్పంచ్ గారు ఈ సారి తహసిల్దార్ గారు (జిల్లా కలెక్టర్) మీ భూమి యొక్క వివరాలు తీసుకోవడానికి మాతో పాటు వచ్చారు. మీరు వారికి మీ భూముల యొక్క వివరాలను అందజేయవలసిందిగా కోరుతున్నాను.





అలాగే, సర్పంచ్ గారూ...

(ఆ తరువాత, గ్రామస్థులంతా సర్పంచ్ గారి ఇంటి వద్దకు చేరారు మరియు వారి భూముల వివరాలను తహసీల్దారుకు ఇస్తారు.) తహసిల్దార్ గారు, ఇంకా ఏమన్నా వివరాలు కావాలా?





సరే, సర్పంచ్ గారూ, ఇప్పుడు నేను వెళ్ళాలి మరియు కొంత కాలం తరువాత నేను మిమ్మల్ని కలుస్తాను... మేము ఇంకొక గ్రామానికి కూడా వెళ్లాలి ఇలాంటి పని మీదే.... మనం దాదాపు ఒక నెల తరువాత కలుద్దాము...





శుభ దినం, సార్.



(ఒక నెల గడిచింది మరియు ఆ తరువాత, అధికారుల బృందం గ్రామానికి వస్తుంది, మరియు వారందరూ సర్పంచ్ గారి ఇంటికి వెళతారు...)

శుభ దిన సర్పంచ్ గారూ.. మీరు ఎలా ఉన్నారు?



శుభ దినం, సార్.... దయచేసి రండి... మిమ్మల్ని అందరినీ కలవడం దయచేసి చెప్పండి మేము మీకు ఏమి చేయగలము ...



సర్పంచ్ గారూ... మీ గ్రామస్తుల భూముల పూర్తి వివరాలు సేకరించాము మరియు వాటి ఆధారంగానే మీ అందరికీ పరిహారం నిర్ణయించబడినది. ఇప్పుడు మేము భూమికి తగినంత పరిహారాన్ని అందజేస్తాము తద్వారా చట్టపరమైన పనులు త్వరలో నిర్వహించవచ్చు తరువాత పనులు ప్రారంభించవచ్చు



చాలా బాగుంది! ఇది చాలా మంచి వార్త. మీకు ఎక్కడ కావాలంటే, ఎలా కావాలనుకున్నా, మేము అందరం సిద్ధం...



(దాని తరువాత, అణు శక్తి డిపార్ట్మెంట్ యొక్క అధికారులు గ్రామస్థులందరికీ తగిన పరిహారంగా చెక్కులను జిల్లా మెజిస్ట్రేట్ సమక్షంలో పంపిణీ చేసారు...)

సర్పంచ్ గారూ, అణుశక్తి డిపార్ట్మెంట్ తరపున, మిమ్మల్ని మరియు మీ గ్రామ ప్రజలందరికీ సహృదయులై ప్రభుత్వ ప్రాజెక్టులో సహాయపడిందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీ అందరినీ నేను అభినందిస్తున్నాను.

మేము మా పనిని కొద్ది రోజులలో ప్రారంభిస్తాము... గ్రామంలోని ప్రజలు అందరూ ప్రారంభోత్సవానికి రావలసిందిగా మేము కోరుతున్నాను తద్వారా మన జాతి పురోగతిలో కూడా మీరు భాగస్వాములు కాగలరు.





తప్పకుండా, సార్? మేము అందరం ఖచ్చితంగా వస్తాము. శ్రీనూ, నువ్వేమంటావు?



అవును, సర్పంచ్ గారూ. ఇది మనమందరం ఖచ్చితంగా గర్వపడే విషయం... మేము అందరం అక్కడికి వస్తాము... (పరిహార చెక్కులు పంపిణీ చేసి అధికారులు వెళ్లిపోతారు మరి కొద్ది రోజుల తరువాత సైట్ వద్ద పని ప్రారంభంఅవుతుంది.)


నిర్మాణ పనులు జరిగే చోట కనబడే దృశ్యం: మనుషులు, అధికారులు, శ్రామికులు,పెద్ద క్రేన్లు, రాళ్ళు, ఇసుక, ఇసుప చువ్వలు మొదలగునవి.





రండి, రండి! సైట్ వద్ద మీకు అందరికీ స్వాగతం. సర్పంచ్ గారూ,
సైట్ నిర్మాణం వద్ద మొదటి రాయి మీరు వేయాలని మేము అందరం
కోరుతున్నాము...

ఓహ్, సార్! ఇది మా అందరికీ గర్వంగా ఉంది...
రా శ్రీనూ, గ్రామస్థుల తరపున మొదటి రాయి నువ్వువేయి.





అహా, పద్దు పద్దు, నా పలన కాదు.





ఓహ్ అంకుల్, సందేహించకండి.. ఫరవాలేదు..
ఇదంతా మా కోసం. మాకెంతో ఆనందంగా, గర్వంగా ఉంది

(శ్రీనూ శేఖర్ తో అంగీకరిస్తాడు మరియు శంకుస్థాపన పూర్తవుతుంది,
ఈ లోగా పెద్ద అరుపు వినిపించింది... 'ఆపండి' అని ఈ పని ఆపండి.
పని ఏదీ జరుగదు. ఇక్కడి నుంచి అందరూ వెళ్ళిపొండి...)



ఓహ్ నాథూ, లఖన్, దంరూ! మీరు అందరూ, ఒక్కసారి అకస్మాత్తుగా!
ఈ రోజు, మీరుదంరూ ఇక్కడికి శికార్ పూర్ నుండి, ఏమిటీ గోల?



తమ్ముడు శ్రీనూ. ఇది సరియైనది కాదు.
మేము ఇక్కడ న్యూక్లియర్ ప్లాంట్ రానీయము.



అవును శ్రీనూ! ఇక్కడ పవర్ ప్లాంట్ ఏదీ నిర్మించకూడదు...
మాప్రాణాలు పోయినా సరే



అవును, అవును. ఇక్కడ
పవర్ ప్లాంట్ స్థాపించితే,
రేడియేషన్ మన పొలాలు,
ధాన్యాగారాలు, మన ఇళ్ళు,
ప్రతి చోటా ... వ్యాపిస్తుంది
మరియు మనం క్యాన్సర్
వలన మరియు
రేడియేషన్ వలన కలిగే
ఇతర వ్యాధుల వలన
చనిపోతాము...





అవును, అవును,,, మనం అందరం చనిపోతాము...
ఇక్కడ ఏమీ కట్టవద్దు... మీరు అందరూ ఇక్కడి నుంచి వెళ్ళిపోండి...

సోదరులారా, దయచేసి శాంతించండి...
ఇటువంటిది ఏమీ జరగదు... ఇవన్నీ మీ మూఢ నమ్మకాలు మాత్రమే ...



అణు శక్తి గురించి అభిప్రాయ భేదం కలిగిన భావనలతో ఒక వ్యక్తి ముందుకు వస్తాడు మరియు సర్పంచితో గట్టిగా ఇలా అంటాడు.

ఆపండి, సర్పంచ్ గారు! నేను కూడా ఈ ప్రాంతంలో నివసించే వాడినే... వీటన్నిటి గురించి నీకు ఏమి తెలుసు అనుకుంటున్నావు? మీరంతా నిరక్షరాస్యులు, సాదాగా, చదువులేని వాళ్లుగా ఉన్నారు ... వీటన్నిటి గురించి నీకు ఏమి తెలుసు? న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుండి హానికరమైన రెడియేషన్ ఎంత బయటికి వస్తుందో మీకు తెలుసా?

దాని తరువాత, ఆ మాటలలో సామాజిక సంక్షేమ సంస్థలు కూడా చేరాయి.

అతను అంటున్నది ఖచ్చితంగా సరియైనదే ... మాకు ఎటువంటి విద్యుత్తు అవసరం లేదు... మొత్తం ప్రాంతం రేడియేషన్‌తో నాశనమవుతుంది ... మేము అంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము... అవును కదండీ, సోదరులారా?





అవును, అవును... ఎందుకు కాదు? ఏమి జరిగినప్పటికీ... ఇక్కడ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ స్థాపించడానికి మేము ఒప్పుకోము... రేపటి నుండి, మేము అంతా నిరసనలో కూర్చుంటాము...



దయచేసి శాంతించండి... దయచేసి నా మాటలు జాగ్రత్తగా వినండి... దయచేసి, అందరూ శాంతించండి...

స్నేహితులారా, మీ మాటల నుండి, ఈ వ్యక్తులు మరియు ఈ సామాజిక సంక్షేమ సంస్థలు మీకు వాస్తవాలను చెప్పలేదని అనిపిస్తోంది... కావున, మీరు అందరూ ఇక్కడకు నిరసన తెలపడానికి వచ్చారు, వారి అసత్యపు మాటలు నమ్మి... నేను మిమ్మల్ని అడుగుతున్నాను లఖన్ అంకుల్... మీకు రేడియేషన్ గురించి వాస్తవంగా ఏమి తెలుసు?

నాథూ అంకుల్... న్యూక్లియర్ పవర్ ప్లాంట్ల యొక్క హానికరమైన ప్రభావాలు ఏవైనా ఉన్నాయేమో మీకు తెలుసా?

మరియు మీరు దంరూ... మీరంతా ఇక్కడికి వారితో నిరసన కొరకు, మీ చదువులు వదిలేసి వచ్చారు... నువ్వు ఒక సైన్స్ విద్యార్థివి... అటువంటి విషయాలు మీ నుండి వినడం అంతగా బాగోలేదు...



అవును, అవును! వీరికి పవర్ ప్లాంట్ అక్కర్లేదు... మీరు వీళ్ల మాటలు నమ్మకండి



నోరు మూసుకో, బాబూ. నీ మాటలతో ఎవరినీ మభ్యపెట్టలేవు... ఇక్కడి నుంచి వెళ్ళిపో ...





వారి సంక్షేమం గురించి జాగ్రత్త తీసుకోవడానికి నువ్వు ఎవరు? ఇది మా రెండు గ్రామాల సమస్య మేము సరైన నిర్ణయం తీసుకొంటాం? చాలా సంవత్సరాలుగా, మనం తీపి మాటల ఉపన్యాసాలతో తప్పుదోవపట్టాము మరియు ఫలితంగా అభివృద్ధి లేదు... ఈ రోజు, దాని ఫలితం మనం మాత్రం వెనకబడిపోయాము...

మరియు లఖన్ అంకుల్... మీరు వ్యతిరేకిస్తున్నారా? పోయిన సంవత్సరం ఆంటీ యొక్క క్యాన్సర్ ఈ రేడియేషన్ ద్వారానే నగరంలోని ఆసుపత్రిలో చికిత్స చేసారని మీకు తెలియదా? ఈ రోజు, ఆంటీ ఆరోగ్యకరంగా జీవిస్తున్నారంటే నయం చేసిన రేడియేషన్ వలననే...





మరియు నాథూ అంకుల్, ఎక్స్-రే మిషన్ లేకపోతే, రెండు సంవత్సరాల ముందు మీ కాలు విరిగిందని ఎవరూ కనుగొనేవారు కాదు ... మీరు సమయంలోపల చికిత్స తీసుకోకపోతే, ఇప్పుడు మీరు నిల్చుని ఉండేవారా?

ఈ రోజు కూడా, సమయానికి సరియైన ఔషధం లేకపోవడం వలన చనిపోయేవారు మన గ్రామాలలో వేల మంది ప్రజలు ఉన్నారు. గ్రామాలలో సరియైన సౌకర్యం లేకపోవడం వలన వేల మంది పిల్లలు చదువుకోలేకపోతున్నారు మరియు వారి జీవితాలలో ఏమీ చేయలేకపోతున్నారు.





ఈ రోజుకు కూడా, మన గ్రామాలలో పరిశుభ్రమైన త్రాగు నీటి సౌకర్యం లేకపోవడం వలన తీవ్ర వ్యాధులైనటువంటి అతిసారం బారిన పడుతున్నారు... వారు ప్రాణాలు కోల్పోతున్నారు... నేటికి కూడా, మెటల్ రోడ్లు మరియు డ్రైన్లు లేకపోవడం వలన, మన ఇళ్ళలోనికి వర్షం నీరు చేరుతుంది... మరియు పందల మంది అన్ని రకాల వ్యాధులైన కలరా, మలేరియా మొదలగువాటి వలన చనిపోతున్నారు.

నేటికి కూడా, దానికి ఎవ్వరూ శ్రద్ధ చూపలేదు... గత 60-65 సంవత్సరాల నుండి, ఈ వ్యతిరేక భావనలతో మనం బాధపడుతున్నాము ... గ్రామంలో ఎప్పుడైనా అభివృద్ధి గురించి ఏదైనా చర్చ జరిగితే... వెలుగును చూసినప్పుడల్లా ... మీలాంటి వారు మరియు సామాజిక సంస్థలు బరిలోకి దూకుతారు ... మరియు ప్రజలను తప్పుదోవ పట్టిస్తారు.

ఇన్నేళ్లై మీరు ఏమి సాధించారని నేను అడుగుతున్నాను? మీకు మీరే పరిశీలించుకోండి... మీ పరిస్థితి ఏమిటి ... గ్రామంలో విద్యుత్ లేదు ... పిల్లలు చదువుకొనలేరు ... సూర్యాస్తమయం తరువాత పంట చేయలేరు... పొలాలలో పంటలకు సాగు నీరు

అందించలేరు... మంచి నాణ్యతగల విత్తనాలను... మీరు కొనలేరు లేదా మీ వద్ద డబ్బు లేక మీకు సుఖాన్నిచ్చే క్రొత్త క్రొత్త వస్తువులను కొనుక్కోలేకపోతున్నారు... మీరు కోరుకున్న జీవితం ఇదేనా? మీ పిల్లల సంతోషం కొరకు కలలు కంటున్నారా? ఈ రోజు, మీ అభివృద్ధి కొరకు ఎవరైనా ఇక్కడికి వచ్చినప్పుడు, మీరు అతనికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి నిలబడతారు...

నిరసన తెలిపి మీరు పొందేదంతా ఏమిటి? మీ పిల్లల భవిష్యత్తు గురించి కొంత ఆలోచించండి... నేడు, ప్రపంచం అంతా, చంద్రుడిపై నివాసం ఏర్పరుచుకోవడానికి ఆలోచిస్తోంది మరియు మనం జగదీష్‌పూర్ మరియు శికార్‌పూర్ లో భూమి మీద కనీసం మంచి జీవితాన్ని కూడా జీవించలేకపోతున్నాము? దీనికంతటికీ బాధ్యులం మనం అని మీకు అనిపించుటలేదా?





నోరు ముయ్యి, బాబూ. నీ లాంటి వాళ్లను చాలా మందిని మేము చూశాము... మీ ఖాళీ వాదనలతో ఏ ఫలితం రాదు. మేము ఈ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాము. మేము ప్రమాణం చేస్తున్నాము.

ఈ గ్రామాల సంపద, ప్రగతి గురించి గ్రామస్తులు కోరేవి వాగ్దానాలు కాదు, ఫలితాలు. ప్రపంచం ప్రమాణాలపై మాత్రమే నడిచితే, అది ఫరవాలేదు. గత 60- 65 సంవత్సరాల సమయంలో మా కొరకు ఏమి చేసారని నేను అడుగుతున్నాను? ప్రతిసారీ మీరు ప్రమాణాలు చేస్తారు మరియు ప్రతిసారీ ప్రజలను తప్పుదోవపట్టించి మీరు అభివృద్ధిని అడ్డుకుంటారు.

ఒక పెద్ద పారిశ్రామికవేత్త ఒక వస్త్ర పరిశ్రమను స్థాపించడానికి మీరే అడ్డుకున్నారు. అప్పుడు కూడా మీ తీయని ఉపన్యాసాలతో ప్రజలను తప్పుదోవపట్టించారు. ఈ రోజు, ఆ పరిశ్రమ ఇక్కడ ఉంటే, ఎంతమందికి ఉద్యోగాలు వచ్చేవో ఒకసారి ఆలోచించండి. ఈ రోజు, మన గ్రామస్థుల జీవన ప్రమాణాలు పెరిగేవి... ఈ రోజు మీ నిరసన వలన ఆ





పరిశ్రమను ఇంకొక గ్రామంలో స్థాపించారు ... ఆ గ్రామంలో చూసిన అభివృద్ధి పరిస్థితులను వెళ్ళి చూడండి. మొత్తం గ్రామం యొక్క అదృష్టం పూర్తిగా మారిపోయిందో!

అందుకనే, మీ నోటికి పురోగతి మరియు అభివృద్ధి మాటలు సరిపోవు... ఈ రోజు, గ్రామస్థులు మేల్కొన్నారు... ఈ సారి, మీరు మమ్మల్ని మోసగించలేరు.







మీరు మరియు మీతో బాటు ఉన్నసామాజిక సంస్థలతో ఇక్కడి నుండి వెళ్ళడం బాగుంటుంది.. లేకపోతే మీకు బాగుండదు... అవును కదండీ, సోదరులారా? అవును, అవును... మీరందరూ ఇక్కడి నుంచి వెళ్ళిపోండి.

(ప్రజల యొక్క కోపం చూసి, అణుశక్తిపై విభిన్న అభిప్రాయ బేధాలు ఉన్న వ్యక్తులు మరియు సామాజిక సంస్థలు ఒకరి తరువాత ఇంకొకరు అక్కడి నుండి వెళ్ళిపోతారు ...)



మరియు లఖన్ అంకుల్, నేను అణుశక్తి గురించి ఇంకొకటి తప్పక చెప్పాలి... న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుండి రేడియేషన్ ఏదీ వెలువడదు... దీని నుండి జనించే విద్యుత్తు చాలా చవకైనది మరియు ఖచ్చితంగా 'ఆరోగ్యకరమైనది.' అంతేకాకుండా, పరిసర వాతావరణం కూడా చాలా సుందరంగా మరియు ఆరోగ్యకరంగా ఉంది ... మరియు ఇది నేను ఆధారం లేకుండా చెప్పడం లేదు... మేము అందరం రాజస్థాన్ ఆటామిక్ పవర్ ప్లాంట్‌ను కొద్ది రోజుల ముందు సందర్శించాము... మరియు ఇదంతా మేము మా కళ్లారా చూసాము... కావున, మీరు కేవలం ప్రశాంతంగా ఉండాలి... అంతా బాగుంది ... అవును కదా శ్రీనూ అంకుల్?



అవును లఖన్. శేఖర్ నిజం చెబుతున్నాడు... కొన్ని నెలల ముందు, మేము కూడా మీలాగే మరియు ఇతర గ్రామస్థులలాగే అవివేకం మరియు మూఢ నమ్మకాలతో, మాట్లాడాము దేవుడు దీవించుగాక శేఖర్, మా కళ్ళను తెరిపించావు.

బాగా చెప్పావు శ్రీనూ. ప్రతి గ్రామంలో శేఖర్ లాంటి యువకుడు, కళ్ళు తెరిపించేవాడు ఉండాలి. చాలా మంచి పని చేశావు, బాబూ... దేవుని దీవెనలు బాబూ, కుమారుడా... (దాని తరువాత, శికార్‌పూర్ ప్రజలు అక్కడి నుండి వెళ్ళిపోతారు.)





వావ్! శేఖర్, నిన్ను చూసి గర్వపడుతున్నాము. ఈ సమస్యను నువ్వు సమర్థవంతంగా పరిష్కరించావు. నిజంగా, మీరు అభినందనీయులు...

శ్రీను మొదటి రాయి వేసిన తరువాత మరియు ప్రతి ఒక్కరూ అభినందనగా చప్పట్లు కొడతారు అందరూ మిఠాయిలతో సంబరాలు జరుపుకుంటారు... తరువాత, అక్కడ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మాణం వేగంగా జరుగుతోంది.




ఒక సంవత్సరం
తరువాత...

రెండు సంత్సరాల
తరువాత...



మూడు సంవత్సరాల తరువాత...







నాలుగు సంవత్సరాల
తరువాత...






ఐదు సంవత్సరాల
తరువాత...

(మరియు ఐదు సంవత్సరాల తరువాత,
న్యూక్లియార్ పవర్ ప్లాంట్ జగదీష్‌పూర్
గ్రామంలో సిద్ధం అయింది...
ప్రారంభోత్సవానికి... ఆ రోజు అందరు
గ్రామస్థులు ప్రారంభోత్సవానికి వచ్చారు...)



మరియు తరువాత...

జగదీష్‌పూర్ న్యూక్లియ




ర్ పవర్ ప్లాంట్

జగదీష్‌పూర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్



మీరందరు ప్రజలకు హార్థిక స్వాగతం. ఆటమిక్ పవర్ ప్లాంట్‌ను మీ గ్రామంలో నిర్మించడానికి అన్ని ఆర్థంలేని నిరసనలు ఉన్నప్పటికీ మీ తెలివి మరియు అవగాహన యొక్క ఫలితమే ఇది. దీనికి మీరందరూ అభినందనీయులు, ప్రత్యేకంగా శేఖర్ గారు.

న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్మాణం తరువాత మన గ్రామం పురోగమించి సుసంపన్నం అవుతుంది. ఇది మనందరికీ సంతోషకరం. రోజంతా విద్యుత్ మనకు అందుబాటులో ఉంటుంది. దీని కొరకు, మేమంతా మీకు చాలా గొప్పగా రుణపడి ఉన్నాము.





(ఆ తరువాత, సర్పంచ్‌గారు ప్రారంభోత్సవ రిబ్బన్ కత్తిరిస్తారు మరియు ప్రజలు సంతోషంగా న్యూక్లియార్ పవర్ ప్లాంట్ లోకి ప్రవేశిస్తారు.)


జగదీష్‌పూర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్

(మరియు ఆ తరువాత, ఒక రోజు, నిర్మాణ ప్రాజెక్టులు కూడా గ్రామంలో మొదలవుతుంది మరియు 2 ఏళ్ళలో జగదీష్‌పూర్ గ్రామం పూర్తిగా మారిపోతుంది.)

నిర్మించిన కమ్యూనిటీ సెంటర్ వైపు ఒకసారి



నిర్మించిన
పాఠశాల వైపు ఒకసారి




నిర్మించిన
ఆసుపత్రి వైపు ఒకసారి...
HOSPITAL


నాన్నా, నాకు న్యూక్లియూర్ ప్లాంట్ లో ఉద్యోగం వచ్చింది.


నిజమా బాబూ? ఇది చాలా మంచి వార్త. నేను మీ అందరికి ఇప్పుడు చెబుతాను ...

(ఇలాగే, చాలా మంది జగదీష్ ఫూర్ న్యూక్లియర్ పవర్ ప్లాంటులో వారి అర్హతను బట్టి ఉద్యోగం పొందారు...)

(కొన్ని సంవత్సరాల తరువాత, ఐశ్వర్యం
అన్ని వైపుల నుండి గ్రామంలో
వర్ధిల్లుతుంది మరియు
గ్రామస్థుల సంతోషానికి అంచులు లేవు...
గ్రామస్థుల కళ్ళ నుండి ఆనంద
భాష్పాలు... ఈ పురోగతి మరియు
అభివృద్ధి చూచి ... మరియు ప్రతి
ఒక్కరి జీవన ప్రమాణాలు చాలా
మెరుగయ్యాయి..)



మరియు తరువాత ముగింపులో...

కొన్ని సంవత్సరాల తరువాత...



వావ్, శ్రీనూ అంకుల్! మీరు పూర్తిగా మారుపోయారు... కొత్త షర్ట్, కొత్త ప్యాంట్, కొత్త కార్... వావ్, ఎంతటి లగ్జరీ

వావ్, లక్ష్మీ ఆంటీ! మీ ఇంటిపై తాటాకుల కప్పు ఉండేది? ఇప్పుడు సిమ్మెంట్ ఇల్లు! వసంత ఆంటీ, మీరు ఇప్పుడు ఈ గ్రామంలో మీ జీవితాన్ని తప్పక ఆనందిస్తూ ఉన్నారుకదా?

నాగార్జున అంకుల్, మీ విషయం ఏమిటి... మీరు సంతోషంగా లేరా?







అలా, జగదీష్‌పూర్ ప్రజలు చాలా తక్కువ కాలంలో ఐశ్వర్యవంతులు మరియు ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఒక ప్రేరణగా మారారు.

సమాప్తం!

- స్నేహితులారా, ఇండియాలో ప్రతి చోట శ్రీనూ మరియు జగదీష్‌పూర్ గ్రామాన్ని, తెలివి లేకుండా మరియు మూఢవిశ్వాసాలు ఇంకా ఉండటం చూసారా. ఈ కథ నుండి మనం ఒక పాఠం నేర్చుకోవలసిన సమయం ఆసన్నమయింది మరియు మన దేశం ఐశ్వర్యవంతంగా చేయడానికి పురోగమించే మార్గంలో తిరిగులేని ప్రమాణం చేయాలి.

- ఎవరైనా ఏదైనా ఒక కొత్త వస్తువు కనుగొంటే చరిత్ర సాక్ష్యంగా ఉంటుంది, తరువాత ఎల్లప్పుడూ కొందరి నుండి, వారు న్యూటన్ లేదా ఐన్‌స్టీన్ అయినా; జేమ్స్ వాట్ లేదా థామస్ ఆల్వా ఎడిసన్ అయినా విమర్శ ఉంటుంది... ప్రారంభంలో, ప్రతి ఒక్కరూ వారిని చూచి నవ్వారు మరియు నిరుత్సాహపరిచారు.. కానీ వారు ఈ సవాలును అనుకూలంగా తీసుకున్నారు, మరియు మొత్తం ప్రపంచం సవాలు చేసినవి ఈ ప్రపంచానికి నేడు వారి బహుమతులు ప్రత్యేకమైనవిగా ఉన్నాయి. కావున, మనం వారి నుండి ప్రేరణ తీసుకోవాలి, తద్వారా వారిని మనం అనుసరించవచ్చు.

మరియు స్నేహితులారా!

- మీరు నిజంగా నిరసన తెలపాల్సివస్తే, అజ్ఞానానికి వ్యతిరేకంగా నిరసన తెలపండి, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా నిరసన తెలపండి, ఆచారానికి వ్యతిరేకంగా నిరసన తెలపండి, అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపండి, కానీ పురోగతి, అభివృద్ధి మరియు ఐశ్వర్యానికి వ్యతిరేకంగా నిరసన తెలపకండి...

- ఎటువంటి పరిస్థితిలోనూ వదులుకోమని ప్రతిజ్ఞ చేద్దాము ... పరిస్థితులు ఎలా ఉన్నా ... మేము వెనుకంజవేయం .. మనం దేశం యొక్క అభివృద్ధి మరియు పురోగతికి మార్గాన్ని ఏర్పాటు చేద్దాం, ఏమయినప్పటికీ...

- మరియు ఇప్పుడు నేను ఇలాంటి ఇంకొక గ్రామానికి వెళతున్నాను... ఇంకొక శ్రీను మరియు ఇలాంటి గ్రామస్థులకు సరియైన మార్గం చూపడానికి ...

ఇప్పుడు మీ వంతు...

జై హింద్.

"అణు శక్తి... దేశం యొక్క శక్తి
పరిశుభ్ర శక్తి ... పరిశుభ్ర ఇండియా"



ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

ప్రచురించినవారు:

డైరెక్టరేట్ ఆఫ్ కార్పొరేట్ ప్లానింగ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ (సిపి మరియు సిసి)

6-S-14, విక్రం సారాభాయ్ భవన్, అణుశక్తి నగర్, ముంబై -**400094**

ఇ-మెయిల్ : cpcc@npcil.co.in | వెబ్ సైట్: www.npcil.nic.in